ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

## గుంటూరు

### కోవిడ్ 19 సహాయ కార్యక్రమాల సమాచారం

యావత్ ప్రపంచాన్ని స్తంభింపజేసి కష్టజీవులను కడగండ్ల పాల్జేస్తున్న కరోనా వైరస్, కోవిడ్ 19 వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం విధించిన లాక్డౌన్ వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమాజ సంక్షేమం లోనే ఉపాధ్యాయుల సంక్షేమం ఉంటుందని విశ్వసించి నిబంధనావళిలో యుటియఫ్ లక్ష్యాలుగా "సామాజిక స్పృహను" చేర్చడం జరిగింది. కేవలం వ్రాసుకోవడానికే పరిమితం కాకుండా నిరంతరం ఆచరణలో పెట్టడం యుటియఫ్‌కే చెల్లింది. 1974లో ఆవిర్భవించిన నాటి నుండి నేటివరకు ఎక్కడ ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు,సామాజిక అణచివేత జరిగినా ఆదుకోవడానికి మేమున్నామంటూ యుటియఫ్ ముందు పీఠిన నిలిచి అందరికీ మార్గదర్శకంగా ఉంటుంది.నిజంగా మన కాలంలో యుటియఫ్ గమనంలో ఇది ఒక చరిత్రే.ఎవరి బలవంతం లేకుండా ఎవరికివారు ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆర్థిక సహాయ, సహకారాలు అందించడంతో పాటు,కార్యక్రమాలు నిర్వహించడంలో భాగస్వాములవుతున్నారు. ఎంతటి అపార నమ్మకం. యుటియఫ్‌కు ఇచ్చే ప్రతి రూపాయికి లెక్క ఉంటుందని, ప్రతి పైసాకు లెక్క చెబుతారని అపారమైన విశ్వాసం మరొక్కసారి నిరూపితమైంది.కేవలం ఉపాధ్యాయులు మాత్రమే కాదు. వివిధ రంగాల ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యాపారులు స్వచ్ఛంగా ముందుకు వచ్చి మావంతు ఈ విరాళం అంటూ ఇవ్వడం ఒక అద్భుతం.

రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు గుంటూరు జిల్లాలో ప్రారంభించిన ఈ కార్యక్రమం మార్చి 31న ప్రారంభమై కేవలం నగదు రూపంలో ఇప్పటివరకు 34 లక్షల రూపాయలు విరాళాలు సేకరించి,నిరాటంకంగా కార్యక్రమాలు నడుపుతూ ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న వారందరికీ అభినందనలు తెలియచేస్తున్నాము.

### మండలాల వారీగా రిపోర్టు జిల్లా కేంద్రం - గుంటూరు




జిల్లాకేంద్రం గుంటూరులో 6 విడతల్లోసహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రాంతీయ కేంద్రమైన గుంటూరు నగరంలో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, పెదకాకాని, తాడికొండ, మేడికొండూరు మండలం ఉపాధ్యాయులు విరాళాలు అందించారు. మొత్తం 78 మంది ఉపాధ్యాయులు 1,38,732/- రూపాయలు విరాళంగాఅందించారు. ఈ విరాళాలతో 3/4/2020న నగరంలోని బిటిఆర్ కాలనీ, 6/4/20న స్వర్ణాంధ్రనగర్, 11/4/20న హెచ్‌బి కాలనీ, 2/5/20న యుటియఫ్ ఆఫీస్, 3/5/20న యుటియఫ్ ఆఫీస్, 7/5/20న నల్లచెరువు కాల్వకట్ట ప్రాంతాల్లో 330 కుటుంబాలకు నిత్యావసరసరుకులు పంపిణీ చేయడం జరిగింది. జనవిజ్ఞానవేదిక, సిఐటియు కూడా మనతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. జనవిజ్ఞాన వేదిక తరఫున 6,000/-రూపాయలువిరాళాలుఅందించారు.

ఈ కార్యక్రమాల్లో శాసనమండలి సభ్యులు కె.స్.లక్ష్మణరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ యం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి యం.కళాధర్,జిల్లాకార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీకన్వీనర్ ఎన్.వి.జగదీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.ఐ.పాత్రాజు, పూర్వఅధ్యక్షులు ఎం.డి.గౌస్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య,జె.వి.వి.నాయకులు ఎల్.వేణుగోపాలరావు, టి.జాన్ బాబు, వెంకటరావు, సిఐటియు, నాయకులు పి.రామారావు తదితరులుపాల్గొన్నారు.

### అమరావతి



అమరావతి మండల శాఖ రెండు విడతలుగా సహాయ కార్యక్రమాలు చేపట్టింది. 20.4.20న మొదటి విడత,కార్యక్రమాలు నిర్వహించారు 53 మంది ఉపాధ్యాయుల నుండి 48000/- రూపాయలు విరాళాలు సేకరించారు అమరావతి,ధరణికోట గ్రామాల్లో 270 మంది పేద గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. చెంచు,యానాది కుటుంబాలకు నిత్యావసరాలు,పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధానకార్యదర్శి యం. నరసింహ రావు, సీనియర్ నాయకులు కె.లక్ష్మినారాయణ, సిహెచ్. శ్రీనివాసరావు, కొండవీటిహనుమంతరావు, సహదేవరెడ్డి, బి.సత్య నారాయణ, జి.కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు, సిపియం నాయకులు మొహిద్దీన్‌లతో పాటు మండల విద్యా శాఖాధికారి ఓ.వి.రామిరెడ్డి పాల్గొన్నారు.

### అచ్చంపేట



అచ్చంపేట మండలశాఖ 13.4.2020,17.4.2020 తేదీలలో రెండు దఫాలుగా సహాయ కార్యక్రమాలు చేపట్టింది. మొత్తం 19,800/- రూపాయలు విరాళాలను 28 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించారు. 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణి చేశారు. 150 మందికి మాస్కులు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో టి,శౌరి రెడ్డి, మురళీబాబు, జి.సాంబశివ రావు, ఎం.సత్యనారాయణ, ఎస్.జయంతిబాబు, నాగరాజు, యలమంద, సునీల్బాబు,సాయి భాస్కర్ పాల్గొన్నారు. మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ ఖాజావలి, వెలగా వినీల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్ ఫోన్ ద్వారా పర్యవేక్షించారు.

### బాపట్ల




బాపట్ల మండలంలో ఏప్రిల్10,11,13,15తేదీలలో మొత్తం నాలుగు విడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. 53 మంది ఉపాధ్యాయుల నుండి 66,754/- రూపాయలును నగదు రూపంలో విరాళాలుగా వసూలు చేశారు. నందిరాజుతోట ఎస్సి కాలనీలో 28, తూర్పు పిన్నిబోయినపాలెం (ఎస్టి) లో 33, హనుమంత నగర్లో 45, ఎం.ఆర్.నగర్, బాపట్లలో 53, మురుకొండ పాడులో -12, పూండ్లలో 10, కె.బి.పాలెం (ఎస్టి)లో - 35 మొత్తం 8 గ్రామాల్లో 216 కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణి చేయడం జరిగింది. 9 రకాల వస్తువులతో ఒక్కొక్కకిట్ విలువ రూ.300/- గా ఉంది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.వినయ్కుమార్, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శేషాద్రి శ్రీనివాస్, మద్దాలసురేష్, సంజయ్, రత్నరాజు, నాంచారయ్య, వెంకటేశ్వర్లు, రత్నబాబు, కళాధర్, జయప్రసాద్, రోహిణికుమార్, రవిబాబు,రాష్ట్ర నాయకులు బండి లక్ష్మి నారాయణ (ప్రకాశం జిల్లా), నాయకులు, సిఐటియు సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

### బెల్లంకొండ




బెల్లంకొండ మండలశాఖ ఆధ్వర్యంలో 22.4.2020న మండలంలోని వెంకటాయపాలెం-80 మందికి, మన్నె సుల్తాన్ పాలెంలో 20మంది, పాపాయ పాలెంలో-10 మొత్తం 110 కుటుంబాలకు నిత్యవసరుకులు, కూరగాయలు నిమ్మకాయలు పంపిణి చేశారు. దీనికిగాను 40 మంది ఉపాధ్యాయుల నుండి 35,000/- రూపాయలు విరాళాలు వసూలు చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 300/- రూపాయలు విలువ చేసే సరుకులు పంచిపెట్టారు. అడవిలో ఉండే ఈ గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇవ్వడంతో మండల స్థాయి అధికారులు ఎంఆర్ఓ, ఎండిఓ, ఎస్ఐ యుటియఫ్ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు బి.ఫణి కుమార్, గౌరవాధ్యక్షులు యం.డి.గౌస్, సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, డి.శ్రీనివాసరావు, సిహెచ్.రామకృష్ణ, సిఐటియు నాయకులు సిహెచ్.పుల్లారావు పాల్గొన్నారు.

### భట్టిప్రోలు




భట్టిప్రోలు మండలశాఖ ఆధ్వర్యంలో 18.4.2020, 25.4. 2020 రెండు దఫాలుగా సహాయ కార్యక్రమాలు జరిగాయి. మొత్తం 47 మంది ఉపాధ్యాయుల నుండి 45,000/- రూపాయలు విరాళాలు సేకరించారు వెల్లటూరు (ఎస్టి) కాలనీ, భట్టిప్రోలు, అద్దేపల్లి (ఎస్టి) కాలనీలలో మొత్తం 170 కుటుంబాలకు 400/- రూపాయలు ఖరీదు చేసే నిత్యావసర సామాగ్రి, కూరగాయలు, మాస్కులు, గ్లౌజులు పంపిణి చేశారు. 2వ విడతల కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి జి.శాంతారావు, మండల అధ్యక్షులు యం.శ్రీనివాస రావు జిల్లా కౌన్సిలర్ ఎం.ఏ.అయూబ్, అకడమిక్ సెల్ కన్వీనర్ కె.శివరామకృష్ణ, టి.శ్రీనివాసరావు, సీనియర్ కార్యకర్తలు సిహెచ్.రాజేష్, ఆర్ఎస్ఎన్ మూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.మనోజ్, సిఐటియు నాయకులు జి.సుధాకర్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**చేబ్రోలు**



చేబ్రోలు మండలశాఖ 25 మంది ఉపాధ్యాయుల నుండి 34,732/- రూపాయలు విరాళాలుగా సేకరించి 13.4.2020న 22.4.2020న 2 విడతల్లో నిత్యావసర సరుకులు, 7 రకాల సరుకులు 56 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఎంఆర్‌సి ప్రక్క ఎస్‌సి కాలనీ, ఎస్‌విఎస్‌పి స్పిన్నింగ్ మిల్, కొత్తరెడ్డి పాలెం గ్రామాల్లో పనులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు సరుకులు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి జి.వెంకటేశ్వర రావు, డి.నాగేశ్వరరావు, ప్రభుదాసు పాల్గొనగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ఐ.పాల్ రాజు, మండల అధ్యక్షులు రమేష్ ఫోన్ ద్వారా పర్యవేక్షించారు.

**చెరుకుపల్లి**



చెరుకుపల్లి మండలశాఖ 3 విడతల్లోనిత్యావసరాలు, 2 విడతల్లో భోజన పంపిణీ కార్యక్రమాలు నిర్వహించింది. 6/4/20, 7/4/20 రెండు రోజుల్లో 300 మందికి భోజనం పంపిణీచేశారు. 11/4/20,14/4/20,18/4/20, తేదీల్లో చెరుకుపల్లి, ఆరుంబాక, పొన్నపల్లి (ఎస్‌టి) కాలనీలో 275 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మొత్తం 70 మంది ఉపాధ్యాయుల నుండి 75000/-రూపాయలు వసూలు చేసి నిత్యావసరాలు, భోజనాలు ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులకు మాస్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సాంబశివరావు, టి.సుబ్బారావు, కోశాధికారి పి.అనిల్‌కుమార్ నిర్వహకులు బి..సాంబయ్యనాయక్, ఎస్‌కె షంషుద్దీన్, పి.వెంకటేశ్వరరెడ్డి, డి.తిరుమలరావు, జె.శ్రీనివాసరావు, వై.ఎస్.గుదారంకయ్య, పి.రాంబాబు, ఎం.ఉమామహేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీలత, బిట్రా ప్రసాద్, బి.శ్రీనివాస రావు, బి.హరిప్రియ, ఆర్‌టిడి ఎంఇఓ ఏ.ఆంజనేయులు, జెడ్‌పి హెచ్‌ఎస్ గుళ్ళపల్లి, హెచ్‌ఎం పి.లాజర్తది తదితరులు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావుపాల్గొన్నారు.

**చిలకలూరిపేట**



చిలకలూరిపేట ప్రాంతీయ కేంద్రం పరిధిలో చిలకలూరిపేట మండలం, చిలకలూరిపేటపట్టణం, నాదెండ్ల, ఎడ్లపాడు ఉన్నాయి. మొత్తం మూడు విడతల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. 3/4/20న, 18/4/20న, 5/5/20న, మొత్తం మూడు ప్రాంతాల్లో 575 మందికినిత్యావసరసరుకులు, కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. 75 మందినుండి 1,46,102/-రూపాయలతో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. వందమందికి మాస్కులు పంపిణీ చేశారు.

చిలకలూరిపేట ఈస్ క్రిస్టియనేపేట ప్రాంతంలో నిర్వహించిన ఈ సహాయ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. పట్టణ సూర్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుటియఫ్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసరెడ్డి, జిల్లాకార్యదర్శి కె.తిరుపతి స్వామి, మండల ప్రధానకార్యదర్శి ఎం.డి.షంషుద్దీన్, నాదెండ్ల మండలశాఖ అధ్యక్షులు ఎల్.రాము, సీనియర్నాయకులు ఎం.సత్య నారాయణ, టి.సత్యనారాయణ, టి.సుధాకర్ ఎస్.రాంప్రసాద్, ఎస్‌కె.ఎండి యాసిన్, వి.నాగమల్లేశ్వరరావు, జె.పార్థసారథి,జెవివి, సిఐటియు నాయకులు, మండల విద్యాశాఖ అధికారి కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**దాచేపల్లి**




దాచేపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో 3/4/20న మండలంలోని మాదినపాడు గ్రామంలో నిరుపేదలు, మిరప కోతలకు వచ్చిన వలస కూలీలు, 100 కుటుంబాలకు 25000/-రూపాయలతో నిత్యావసరాల కిట్టును అందించడం జరిగింది. ఈకార్యక్రమానికి వారధి ఫౌండేషన్ సహకారం అందించింది.

ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ జి.లెవీ, జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, జిల్లాకౌన్సిలర్ మస్తావలి, పి,సత్యానందరావు, కోశాధికారిలు ఎం.శ్రీనివాససాయి పాల్గొన్నారు.

**దుగ్గిరాల**




దుగ్గిరాల మండలంలో మొత్తం నాలుగు విడతల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 10/4/2020న మొదటి విడతలో 50 కుటుంబాలకుఒక్కొక్కకుటుంబానికి 400/-విలువ చేసే నిత్యావసర కిట్లు, 15/4/20న రెండవ విడతలో 65 కుటుంబాలకు 400 రూపాయలు ఖరీదైన కిట్లు, 5 కేజీల బియ్యం, 25/4/20న 75 కుటుంబాలకు 350/-రూపాయలు విలువ చేసే కిట్లు, 29/4/20న నాల్గవ విడతగా 50 కుటుంబాలకు 350/- రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈమని, దుగ్గిరాల,తుమ్మపుడి, చిలువూరు, మంచికల పూడి, కంఠంరాజు కొండూరు గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, జిల్లాకార్యదర్శి ఎం.డి.గయాసుద్దౌలా, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.శ్రీనివాసరావు, పి.ఎం. గోపీనాథ్‌రెడ్డి, జెడ్‌పిహెచ్ ప్రధానోపాధ్యాయులు ఈమని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, స్థానిక కార్యకర్తలు నాయకులు ప్రసాద్, కరీముల్లాహుస్సేన్, ఎం.శ్రీనివాసరావు, కే.శ్రీనివాసరావు, పరశు రామ్, అంజనీదేవి, సాయికృష్ణ, లోకంపూర్ణచంద్రరావు సిఐటియు నాయకులుపాల్గొన్నారు.

**దుర్గి**




దుర్గిమండల శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సహాయకార్యక్రమాలు చేశారు. జిల్లాలోనే అత్యధికంగా విరాళాలు సేకరించినశాఖగా దుర్గి నిలిచింది. వీరు 190 మందిఉపాధ్యాయులు, ఇతర శ్రేయోభిలాషుల నుంచి నగదు రూపంలో 1,82,368/-రూపాయలు సేకరించగా 22.5 క్వింటాళ్లబియ్యం, 115 కేజీల కందిపప్పు సేకరించి రికార్డు సృష్టించారు. ఇవన్నీ కలిపి మొత్తం విలువ 2,59,102/- రూపాయలు. మండలంలో పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటివిడతలో 300 కుటుంబాలకు, రెండవ విడతలో 150 కుటుంబాలకు 600 రూపాయలు విలువగల నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. మండలంలోని దుర్గి, చెంచుకాలనీ, గజాపురం, ఓబులేసునిపల్లె, ధర్మవరం, అడిగొప్పుల, కంచరగుంట, ఎం.పి.తండా, ఎన్.ఎన్.తండా, ముటుకూరు మొత్తం పది కేంద్రాల్లో సహాయ కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మొదటి నుండి చివరి వరకూ సిఐటియు తోకలిసి నడవడం ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చు.

ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథులుగా ఎంపిడిఓ రాంబాబు, ఎంఇఓ కె.వీరయ్యచౌదరి, దాచేపల్లి ఎంఇఓ ఎస్.గోపాలరావు,రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు డి.మాణిక్యం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు శివరామయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌లు ఎస్ఎస్ జ్ఞానయ్య, ఎన్.రాధాకృష్ణ మూర్తి, ఎస్‌కె అన్వర్ భాష పాల్గొన్నారు.

యుటియఫ్ రాష్ట్రకౌన్సిలర్ ఏ.శ్రీనివాసరావు, సీనియర్నాయకులు ఎం.గోవిందయ్య, జిల్లాకౌన్సిలర్స్ వై.ఏడుకొండలు, ఏఎన్‌వి వీరేశ్వరరావు, సీనియర్ నాయకులు ఏ.యోగయ్య, వి.సీతారాం నాయక్, ఎం.డేవిడ్, ఆర్.అమరలింగేశ్వరరావు, టి.పోతురాజు, పి.నాగశేషుబాబు, ఎం.రంగయ్య, ఎం.కోటేశ్వరనాయక్ సిఐటియు నాయకులు వి.కోటానాయక్, మహేష్ పాల్గొన్నారు.

దుర్గిమండలశాఖ బాధ్యులుమండలంలోని అన్ని గ్రామాలకు సహాయం పూర్తి చేసిపొరుగు మండలాలైన మాచర్ల,వెల్దుర్తి మండలగ్రామాల్లో కూడా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటారు. జిల్లాలోనే ఇది రికార్డుగా చెప్పవచ్చు.

**గురజాల**



గురజాల మండలశాఖ ఆధ్వర్యంలో 7 విడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. గురజాలలో జిఐసి కాలనీ, ఎస్‌టి కాలనీ ప్రాంతాలలో మొత్తం 390 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, మాస్కులు పంపిణి చేశారు. దాదాపుగా 60,000/- రూపాయలను ఉపాధ్యాయుల నుండి విరాళాలుగా వసూలు చేయడం జరిగింది. 15 మంది ఉపాధ్యాయులు నిత్యావసరాల పంపిణీలో పాల్గొన్నారు. ప్రధానంగా జిల్లా కార్యదర్శి టి.అరుణ్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రసాద్, నరసింహారావు, కాంతారావు, రిజ్వానబేగం పాల్గొన్నారు.

**కాకుమాను**

కాకుమాను మండలం కాకుమానులో ఎస్‌టి కాలనీలో నిరుపేద కుటుంబాలకు కూరగాయలు పంపిణిచేశారు. 100 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 150/-రూపాయలు విలువ చేసే కూరగాయలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధానకార్యదర్శి జి.యేసోబు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీనికిగానుమొత్తం 15000/- రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

**కారంపూడి**



కారంపూడి మండలశాఖ రెండు విడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించింది. 17/4/20న, 18/4/20న 50 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 540/- రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. కారంపూడిలో మొత్తం 4ప్రాంతాల్లో బాగా వెనకబడిన కుటుంబాలకు ఈ సహాయం చేశారు. ఈ సహాయకార్యక్రమాల్లోజిల్లాకార్యదర్శి జె.వాల్యానాయక్, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, ఏ.బిక్షమయ్య, స్థానిక యుటియఫ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. దీనికోసం 29 మందిఉపాధ్యాయులనుండి 27000/-రూపాయలు విరాళాలు వచ్చాయి.

**కర్లపాలెం**



కర్లపాలెంమండలంలో 12/4/20 న మొదటి విడత సహాయ కార్యక్రమాలు జరిగాయి. సీనియర్నాయకులు తాడికొండ శ్రీనివాస రావు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుటియఫ్ ఆవిర్భావకాలం నుంచి సామాజిక స్పృహతో పనిచేస్తుందని, ఉపాధ్యాయులకే కాదు సమాజంలో ఎవరికీ ఏరకమైన కష్టమొచ్చినా మేమున్నామంటూ సహాయ కార్యక్రమాల్లో ముందుంటుందని, కరోనా సమయంలో కూడా యుటియఫ్ సాయంలో ముందు పీఠిన నిలవడం అభినందించదగిన విషయం అన్నారు. కర్లపాలెం మండలంలో 8 గ్రామాల్లో నిత్యావసర సరుకులకిట్లను పంపిణీ చేశారు. 63 మంది ఉపాధ్యాయుల నుండి 77,745/- రూపాయలు విరాళాలు వసూలు చేసి 340 కుటుంబాలను ఆదుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాడికొండ శ్రీనివాస రావు, ఆర్.రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంక టేశ్వరరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం.డి.అక్రంఘోరీ, భూపతి, మున్వర్భాష పి.వెంక టేశ్వర్లు, పోలీసురావు తదితరులు పాల్గొన్నారు.

**కొల్లిపర**



కొల్లిపర మండలంలో 57 మంది ఉపాధ్యాయుల నుండి 66,332/- రూపాయలు విరాళాలు వసూలు చేసి మండలంలోని 4 ప్రధానకేంద్రాల్లో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న అత్యంత నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. మొత్తం 10 రకాలవస్తువులనుఅందించడంజరిగింది. 140 కుటుంబాలు ఈ సహాయ కార్యక్రమాల్లో లబ్ధిపొందాయి.

ఈ కార్యక్రమాల్లో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి ఎ.కుటుంబరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.దేవదాసు, పి.నేతాజీ, సిఐటియు నాయకులు స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కొల్లూరు**



కొల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో అనేక గ్రామాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. 16/4/20న ప్రారంభించిన సహాయ కార్యక్రమాలు 3 విడతలుగా జరిగాయి. ఈపూరు,బోస్నగర్, కెటి కాలనీ, రావికంపాడు, మాలలంక తదితర గ్రామాల్లో 480 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కొన్నిగ్రామాల్లోకూరగాయలుకూడాపంపిణిచేశారు 68700/- రూపాయలను విరాళాలుగా వసూలు చేసిసేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి జి.శాంతారావు, జిల్లా ఆడిట్

కమిటీ సభ్యులు ఎన్.వి.రాంబాబు, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వినోద్ బాబు, కె.వీరాంజనేయులు, సీనియర్ నాయకులు కేవీ.శ్రీనివాసరావు, పి.పరిశుద్ధరావు, ఎస్వీ.సుబ్బారావు, పి.శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కృపానందం, సిఐటియు నాయకులు కృష్ణమోహన, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**క్రోసూరు**



క్రోసూరు మండలంలో ఉపాధ్యాయుల నుండి సేకరించిన 57,000/- రూపాయలు విరాళాలతో పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టారు. 300 కుటుంబాలకు 8 రకాల వస్తువులతో కిట్లు తయారు చేసి పంపిణీ చేశారు. లాక్‌డౌన్ విధులు నిర్వహిస్తున్న 150మంది పోలీస్, ఆరోగ్య, పారిశుద్ధ్య, ఆర్‌టిసి కార్మికులకు, వికలాంగులకు భోజనం పంపిణీ చేశారు. మండలంలోని అందుకూరు, అనంతవరం, విప్పర్ల, బయ్యవరం, ఊటుకూరు గ్రామాల్లో సహాయం చేశారు. తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులకు సహాయం చేశారు.

ఈ కార్యక్రమాల్లో యుటియఫ్ జిల్లాకార్యదర్శి బి.నరసింహారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏ.రవీంద్రనాధ్ ఠాగూర్, పి.శేషగిరిరావు, స్థానిక నాయకులు కె.భాష, యం.మోహన్ బాబు, ఆర్.వరప్రసాద్, కె.వి.ఎస్.సత్యనారాయణ, బి.గోవిందరెడ్డి, కృష్ణంరాజు, టి.అప్పిరెడ్డి, విజయబాబు, ఐద్వా నాయకులు పి.పద్మ, టి.వాణి, టి.రమాదేవి, కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల**



మాచర్ల, వెల్దుర్తి సంయుక్తంగా సహాయ కార్యక్రమాలు నిర్వహించాయి. 4/4/2020 న మొదటి విడతగా సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, ఎస్ఐ సంధ్యారాణి ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. 6/4/20న వలస కూలీలు 300 పైగా ఉన్న ప్రాంతం నెహ్రూ నగర్, 9వ వార్డులో సాయం అందించారు. 18/4/20,20/4/20 తేదీల్లో మరో రెండు విడతలుగా మొత్తం 400 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందించడం జరిగింది.

ఈ సహాయ కార్యక్రమాల్లో జిల్లాకార్యదర్శి ఎస్‌బిఎస్ నాగరాజు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏ.నాసర్‌రెడ్డి, ఎస్‌కె నసీర్, రాష్ట్రకౌన్సిలర్ బి.వి.శ్రీనివాసరావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్నాయకులు విజె ఫ్రాంక్లిన్, ఎస్‌కె గాలిబ్ సాహెబ్, నజీర్, కె.కోటేశ్వరరావు, జెవివి జిల్లా కార్యదర్శి జెవికెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మేడికొండూరు**



మేడికొండూరుమండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సరిపూడిగ్రామ పొలాల్లో గుడిసెల్లో నివాసం ఉంటూ, మిర్చికొత్త పనులకు వెళ్ళే వలసకూలీలకు మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. లాక్‌డౌన్ వల్ల 2 నెలలనుంచి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న కూలీలకు యుటియఫ్ మండలశాఖ అందించిన ఈ సహాయం కొంత ఊరటనిచ్చింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్రసహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ప్రచురణల కమిటీ కన్వీనర్ యం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి యం.కళాధర్, మండల అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు యు.గంగయ్య, పి.మరియన్న, సీనియర్ నాయకులు సూర్యప్రకాశ్ రెడ్డి, సిఐటియు నాయకులు బొట్లరామకృష్ణ, మెసెంజరు సభాని తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి**



మంగళగిరి మండలశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా సహాయ కార్యక్రమాలు నిర్వహించారు 9/4/20న ప్రారంభించిన సహాయ కార్యక్రమాలు 17/5/20 వరకు కొనసాగిస్తూనే ఉన్నారు. దాదాపు 15 విడతలుగా చేసిన సహాయంలో 1,50,000/- ఖర్చు పెట్టారు.

1000 కుటుంబాలు/వ్యక్తులు లబ్ధి పొందడం జరిగింది. మండలంలో వెంకట్రెడ్డిపాలెం, కాజ గ్రామాల్లో ఉన్న ఒడిస్సా, బెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్ఘడ్, రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు 600 మందికి భోజనాలు ఏర్పాటుచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు భోజనం వడ్డించారు. ఎంత ఆర్థికంగా ఇబ్బందులుఉన్నా యుటియఫ్ కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో ముందుంటారని, యుటియఫ్ లక్ష్యాలలో సామాజిక సేవ ఒక ప్రధాన అంశం అని తెలిపారు. దాదాపుగా 750 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. పానకాలస్వామిగుడి మెట్ల దగ్గర నివసించే కూలీలకు, పాతమంగళగిరి, మంగళగిరి రత్నాల చెరువు 27వవార్డు, పెదవడ్లపూడి, ఆత్మకూరు, ఎర్రబాలెం, నవులూరు, నిడమర్రు, కురగల్లుతదితరగ్రామాల్లోనిత్యావసరాలు, కూరగాయలుపంపిణీచేయడంజరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు.రాజశేఖర్, పి.పుష్పవతి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎన్.కుసుమకుమారి, మండల ప్రధానకార్యదర్శులు సిహెచ్.సత్యశివనాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు సతీష్, అన్నమేరీ, అచ్యుతరావు, కెవిఆర్ ప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం కంప్యూటర్ ఇన్చార్జ్ బి.శిరిష్బాబు, సిఐటియు నాయకులు, జెవి రాఘవులు, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**ముప్పాళ్ళ**



ముప్పాళ్ళ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తొండపి, దమ్మాల పాడు, ఇరుకు పాలెం తదితర గ్రామాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న మండలమైన ఉపాధ్యాయు లందరూ సత్తెనపల్లి, నరసరావుపేటలోఉన్నాఖ కచ్చితంగా సహాయం చేయాలన్న సంకల్పంతో 26,000/-రూపాయలు సమీకరించి 100 కుటుంబాలను ఆదుకున్నారు. నిత్యావసర సరుకులు పంపిణీచేశారు.

ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు కె.విజయ్కుమార్, ఆవుల సురేష్, సాంబిరెడ్డి పాల్గొన్నారు. మండల ప్రధానకార్యదర్శి ఎస్కె షరీఫ్ భాషా పర్యవేక్షణ చేశారు.

**నగరం**

నగరం మండలంలో 11/4/20 న మొదటి విడతసహాయ కార్యక్రమాలను ప్రారంభించి మొత్తం మూడు విడతలుగా కార్యక్రమాలుచేశారు. 13రకాల నిత్యవసర వస్తువులతో ప్యాకెట్లు తయారు చేసి రెండువందల కుటుంబాలకు పంపిణీ చేశారు. 57000/- రూపాయలు విరాళాలు సేకరించడం జరిగింది. నగరం ఎస్టి కాలనీ, ఈదుపల్లి, దాసరిపాలెం, తదితరబాగా వెనుక బడిన గ్రామాల్లో గిరిజనులకు సహాయం అందించారు. మండల విద్యాశాఖ అధికారి బి.హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై యుటియఫ్ సామాజిక సేవను అభినందించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వి. సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.శ్రీనివాస రావు, సిహెచ్.కోటేశ్వరరావు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నరసరావుపేట**




నరసరావుపేట ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం, నరసరావుపేట టౌన్, రొంపిచర్ల, నకరికల్లు, సంయుక్తంగా 4 ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల గుంటూరు తర్వాత కరోనా పాజిటివ్ కేసులు నరసరావుపేట టౌన్లో నమోదు అయి సంచలనం సృష్టించడం జరిగింది. అయినా యుటియఫ్ నాయకులు భయపడకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే కార్యక్రమాలు చేశారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించారు. టౌన్లో రామిరెడ్డిపేట, పాలపాడురోడ్డు, చినతురకపాలెం, నిరుపేదలు నివాసం ఉండే పేటల్లో సరుకులు పంచిపెట్టడం జరిగింది. 72,116/- రూపాయలు విరాళాలు వసూలు చేసి 350 కుటుంబాలకు సాయంచేశారు.

ఈ కార్యక్రమాలు నిర్వహించడంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్. సుందరరావు, సీనియర్ నాయకులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టా కోటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.శ్రీనివాసరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.రత్నకుమార్, కె.లక్ష్మినారాయణ, కె.శ్రీనివాసమూర్తి, ఎస్కె. గౌస్, నెల్లూరి బ్రహ్మయ్య, గొడుగు ఆంజనేయులు, ఎన్.సురేష్, కె.నరసింహారావు, రాము, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**నకరికల్లు**

నకరికల్లు మండలశాఖ నరసరావుపేట ప్రాంతీయశాఖల్లో భాగంగా 59,667/- రూపాయలు విరాళాలుగా వసూలుచేసి దాదాపు 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా సహాఅధ్యక్షులు ఎన్.సుందరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.శ్రీనివాసరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఎస్కె ఎండి గౌస్, పల్లెయానా స్థానిక ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

**నిజాంపట్నం**




నిజాంపట్నం మండలశాఖ కరోనా బాధిత అన్నార్తులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి నడుం బిగించింది. ఉపాధ్యాయులను కదిలించి 70,000/-రూపాయలు విరాళాలుగా వసూలుచేశారు. ఈ మొత్తంతో సముద్ర తీర గ్రామాల్లో చేపల వేటలేక నిరాశ్రయులైన పల్లెకారులు, గిరిజనులు, ఆకలితో అలమటిస్తున్న పేదలకు, 3దశలో సహాయ కార్యక్రమాల్లో భాగం నిత్యావసర సరుకులు, కూరగాయలు, మాస్కులు, ఐడి కార్డులు పంపిణీచేశారు. మండలంలోని కొత్తపాలెం, అడవులదీవి, బావాజీపాలెం, హార్బర్రోడ్డు, నిజాంపట్నం తదితర ప్రాంతాల్లో 350 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 100మంది కరోనా డ్యూటీలు చేసే ఉద్యోగులకు ఐడి కార్డులు, మాస్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.గణేష్‌రావు, సిహెచ్.బాపయ్య, స్థానికనాయకులు పాల్గొన్నారు. తీరప్రాంత మండలంలో జరిగిన ఈ కార్యక్రమాలను అందరూ ప్రశంసించారు.

**పెదకాకాని**



పెదకాకాని మండలశాఖ ఆధ్వర్యంలో 10/5/2020న 9 రకాల నిత్యావసర వస్తువులతో కిట్లు తయారు చేసి మండలంలోని నంబూరు యానాది కాలనీ, పెదకాకాని దర్గాసెంటర్, అగతవరప్పాడు కాలనీలో మొత్తం 166 కుటుంబాలకుపంపిణీచేయడంజరిగింది. దీనికోసం 58,602/- విరాళాలు సమీకరించి ఖర్చు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ మండల విద్యా శాఖాధికారి డి. బలరాం, జిల్లా కార్యదర్శి సిహెచ్.ఆదినారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఏఎల్.శివపార్వతి, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.బెస్లీలు, ఎస్కె బాజీబాబా, సీనియర్ నాయకులు ఇ.ప్రతాప్ రెడ్డి, ఏ.సీతారామిరెడ్డి, సిహెచ్.బాలకృష్ణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శి సిహెచ్. ఆదినారాయణ స్వగ్రామం కూడా పెదకాకాని కావడంతో ఆయన రెండువిడతలుగా రైల్వేస్టేషన్, దర్గాసెంటర్‌లో వలస కూలీలు, యాచకులు, నిరుపేదలకు భోజనం పంపిణీ చేశారు. మాస్కులు పంచిపెట్టారు. దీనికోసం 12000/- రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆది నారాయణ గారి భార్య ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**పెదకూరపాడు**




పెదకూరపాడు మండలం శాఖ 21/4/20న మండలంలోని 100మంది వలస కార్మికుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మిరపకోతకు తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలు మండల కేంద్రంతో పాటు, 75 తాళ్లూరు తదితర ప్రాంతాల్లో ఉన్నారు. దీనికోసం 20,000/- రూపాయలు విరాళాలు వసూలు చేయడం జరిగింది.

ఈ సహాయ కార్యక్రమాల్లో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.హాషం, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్, సాంబశివరావు, మండల తహాశీల్దారు, మండల విద్యాశాఖాధికారి పాల్గొన్నారు.

**పెదనందిపాడు**



పెదనందిపాడు చిన్న మండలమైనా, నిర్మాణ పరంగా బలహీన మైనదైనా సేవా కార్యక్రమాలు చేయాలనే లక్ష్యంతో మండలంలోని సిఐటియు నాయకులతో కలిసి 18/4/20న పెదనందిపాడు ఎస్టి కాలనీలో ఉన్న 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధానకార్యదర్శి సత్య నారాయణ, సీనియర్ నాయకురాలు ఎం.జవహర్‌రాణి, సబ్ ఇన్స్‌స్పెక్టర్, తహాశీల్దారు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

**ఫిరంగిపురం**




ఫిరంగిపురం మండలశాఖ ఆధ్వర్యంలో 2/4/20న 25 కేజీల కందిపప్పు, 250 కేజీల బిపిటి బియ్యం, 400 గుడ్లు మొదటి విడతగా పంపిణీ చేయడం జరిగింది.తర్వాత మరో రెండు విడతల్లో పొనుగుపాడు, నరసరావుపేట, పేరేచర్ల, స్టోన్‌క్రషర్లలో పని చేసే కార్మికులకు, అమీనాబాద్లోవలస కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమాల్లో మండలశాఖ ప్రధానకార్యదర్శి జి.శ్రీనివాసా కార్తీక్, స్థానిక ఉపాధ్యాయులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

**పిడుగురాళ్ళ**



పిడుగురాళ్ళ మండలశాఖ ఆధ్వర్యంలో 38,000/–రూపాయలు ఉపాధ్యాయుల నుండి విరాళాలు వసూలు చేసి 140మంది పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు కిట్లుపంపిణీ చేశారు. కరోనా సేవలలో అలు పెరగక సేవలందిస్తున్న మున్సిపల్ వర్కర్లకు సహాయం చేయడం సముచితమని భావించిఈ కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సహాయకార్యక్రమాల్లో జిల్లా గౌరవాధ్యక్షులు జి.విజయసారథి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తహాశీల్దారు పి.భాస్కర్ రావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు షేక్ జమాల్, సీనియర్ నాయకులు ఎస్‌కె.ఖాసింపీరా, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోసు ప్రసాద రావు, పి.శివశంకర్, డి.శ్రీనివాసరావు, ఎం.వి.సాంబశివ రావు, ఎన్.ఏడుకొండలు, పి.దయాకర్, ఆర్.జాకబ్‌నాయర్, ఎం. నాగయ్య, పి.నాగేశ్వరరావు, కొత్త రామకృష్ణ, పోతిరెడ్డి, ఆర్.సత్య నారాయణ, ఎస్.హనుమంతరావు, ఎన్.హనుమంతరావు, కె.దేవదాసు, ఏ.రవికుమార్, విశ్వరూపాచారి, బిఎం దాసు, కెవిఎస్ఎన్ ప్రసాద్, ఎస్ఎం దాసు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**పిట్టలవానిపాలెం**

పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామంలో 2/4/20న 160 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సయ్యద్ హబీబ్, కర్లపాలెం మండలశాఖ ప్రధానకార్యదర్శి ఎండి అక్రం ఘోరీ, సీనియర్ నాయకులు ఎండి రహంతుల్లా, ఎస్‌డి నయీం, షాన్వాజ్, సులేమాన్, జానీ బాష తదితరులు పాల్గొన్నారు.

**పొన్నూరు**




పొన్నూరు మండలం, పొన్నూరు పట్టణం, కాకుమానుశాఖలు పొన్నూరు ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. పొన్నూరు మండలం, పట్టణంలోని 4 కేంద్రాలలో 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 70,000/–రూపాయలు విరాళాలుగా సేకరించి నిత్యావసర సరుకుల కిట్లు తయారు చేసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి పి.వి.శ్రీనివాసరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అబ్దుల్ రెహామాన్, జి.జితేంద్ర, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.సాయికృష్ణ, పట్టణశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.శివప్రసాద్ రావు, ఎస్‌కె మౌలాలి, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజుపాలెం**



రాజుపాలెం మండలశాఖ ఆధ్వర్యంలో నాలుగు విడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని రెడ్డిగూడెం, మొక్క పాడు, బ్రాహ్మణపల్లి, అనుపాలెం తదితర గ్రామాల్లో 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 45,000/ – రూపాయలను విరాళాలుగా సేకరించి సహాయ కార్యక్రమాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్.మల్లికార్జునరెడ్డి, ఎస్‌కె సులేమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె బురాన్, కోశాధికారి బాలాజీ నాయక్, తహాశీల్దారు చెంచు లక్ష్మి, ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు, సుభాని, CITU నాయకులు ఆంజనేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రెంటచింతల**



రెంటచింతల మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలో కోవిడ్ 19 విధులు నిర్వహిస్తున్న పోలీసు, ఆర్‌టిసి సిబ్బందికి, నిరాశ్రయులైన పేదలకు, రైల్వేస్టేషన్లో ఆశ్రయం పొందుతున్నయాచకులకు100 మందికి భోజనాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఏ.మేరీజోస్నా, ఎన్‌వి వసంత కుమారి, భారతి, నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆర్.సాల్మన్ రాజు, రాజుకుమార్, సాగర్‌బాబు, అన్వరుల్లా, నాసరయ్య, పిఇటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రేపల్లె**



రేపల్లె మండల శాఖ ఆధ్వర్యంలో 36,500/- రూపాయలు విరాళాలుగా వసూలు చేసి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేశారు. లాక్‌డౌన్ కారణంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలను గుర్తించి సహాయం చేయడం జరిగింది. సుమారుగా 120 కుటుంబాల వారు ఈ సహాయాన్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి కె.శివశంకర్, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.రవీంద్రబాబు, కె.గోపాలకృష్ణతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు కూడా హాజరయ్యారు.

**రొంపిచర్ల**



నరసరావుపేట ప్రాంతీయ శాఖల్లో భాగమైన రొంపిచర్ల మండల శాఖ సంయుక్తంగా సహాయ కార్యక్రమాలు నిర్వహించింది. రొంపిచర్లతో పాటు మండలంలోని పరగటిచర్ల, వడ్లమూడి వారి పాలెం, సంతగుడిపాడు, విప్పర్ల, పొలాల్లోనివాసంఉంటున్న వలస కూలీలకు సరుకులు పంచారు.

ఈకార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.శ్రీనివాసరావు, తంగెళ్ళ వెంకటేశ్వర్లు, కెహెచ్ఎన్‌వి సుబ్రహ్మణ్యం, జి.రామాంజనేయులు, సురేష్, కె.నరసింహారావు, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎన్.సుందరరావు, ఎం.మోహనరావు, టి.వెంకటేశ్వర్లు, టి.వెంకటరావు, మస్తాన్ షరీఫ్, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి**



సత్తెనపల్లి ప్రాంతీయశాఖల కేంద్రం సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు శాఖలు ప్రాంతీయ కేంద్రంగా ఉన్నాయి. సత్తెన మండలశాఖ ఆధ్వర్యంలో 52,000/-రూపాయలు విరాళాలుసేకరించిఫణిదం, భట్లూరు ప్రాంతాల్లో మిర్చికోతకు వచ్చిన తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల నుండివచ్చి లాక్‌డౌన్ వల్ల ఇబ్బంది పడుతున్న వలస కార్మికులు రెండు వందల కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఆదరణ వృద్ధాశ్రమంలో వందమంది వృద్ధులకు ఒకరోజు భోజనంపెట్టి, పండ్లు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, ఎస్‌డి సలీం, జిల్లా కౌన్సిలర్ కిషోర్, స్థానిక టీచర్లు, ఎంఇఓ ఏ.శ్రీనివాసరావు, ఎంఆర్ఓ, ఎంపిడిఓ పాల్గొన్నారు. సిఐటియు నాయకులుపాల్గొన్నారు.

**తాడేపల్లి**



తాడేపల్లిమండలంలో 14/4/20 నతాడేపల్లిలోని ముగ్గురోడ్డు ప్రాంతంలో భోజనం పంపిణీతో సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. మొత్తం ఆరు దఫాలుగా చేసిన కార్యక్రమాల్లో వడ్డేశ్వరం, ఇప్పటంలలో పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు, సాయిటైగర్లు

పంచారు. ప్రకాష్‌నగర్ కాలనీ వలస కార్మికులకు 250 కేజీల గోధుమ పిండి, 125కేజీల బంగాళ దుంపలు, కొలనుకొండ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్లు, మాస్కులు పంపిణీ జరిగింది. తాడేపల్లిలో యానాదులకాలనీ, ఉండవల్లికట్ట, పెనుమాక, %బు% కాలనీ, రాధారంగనగరాలలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు. తాడేపల్లి ప్రకాష్‌నగర్ కాలనీలో 400 కుటుంబాలకు కూరగాయలు పంచారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.ఆంజనేయులు, కోశాధికారి కె.రాంబాబు, జి.సతీష్, కె.రాఘవరావు, జెడ్‌పిహెచ్‌ఎస్ వడ్డేశ్వరం, ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**తెనాలి**

తెనాలి మండలం తెనాలి పట్టణంలో భాగస్వామిగా ఉంటూ సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 25000/- రూపాయలు విరాళాలు తెనాలి పట్టణానికి అందించడం చేశారు.

**తుళ్ళూరు**



రాజధాని మండలమైన తుళ్ళూరుశాఖ ఉపాధ్యాయుల నుండి 75,924/- రూపాయలు విరాళాలుగా వసూలు చేసిమండలంలో సహాయ కార్యక్రమాలు చేశారు. 130 కుటుంబాలక ౨ఒక్కొక్క కుటుంబానికి 550/- రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు ప్యాకెట్లు పంపిణీ చేశారు. 10 రకాల వస్తువులను పంచారు. తుళ్ళూరు చెంచుపేట, వెంకటపాలెం, యానాదులకాలనీ, కృష్ణాయపాలెం,యానాదులకాలనీ, కృష్ణానది ప్రక్కన మత్స్య కారులకు పంపిణీ చేశారు.

ఈ సహాయ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.రవిచంద్రశేఖర్, మండల అధ్యక్షులు ఉ,రఘునాథ్, జిల్లా కౌన్సిలర్ ఏ.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు లకుమాదేవి, విజయవాడ నగర కార్యదర్శి వి.కొండల రావు, సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యారావు పాల్గొన్నారు.

**చుండూరు**

చందూరు మండల శాఖ ఆధ్వర్యంలో 14/4/2020న సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. మూడువిడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. 35,000/- రూపాయలు విరాళాలు సేకరించి ఉపాధి కోల్పోయిన పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు, ఆశావర్కర్లకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఎంఆర్‌సి పరిసర ప్రాంతంలోని ఎస్‌టి కాలనీ, మోదుకూరు తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు చేశారు.

ఈ సహాయ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఉదయ్‌భాస్కర్, టి.హరిబాబు, గౌరవాధ్యక్షులు ఎస్.రవికిరణ్, సహాధ్యక్షులు ఆర్. ఆనందాబాబు, సీనియర్ నాయకులు జి..వెంకటేశ్వరరావు, ఎస్‌కె జాన్‌సైదా, నాగమల్లేశ్వర రావు, తహశీల్దారు సిహెచ్ విజయజ్యోతి కుమారి, ఎంఇఓ ఎం.వెంక టేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

**వట్టిచెరుకూరు**



వట్టిచెరుకూరు మండలశాఖ ఆధ్వర్యంలో లాక్‌డౌన్ వల్ల ఉపాధి కోల్పోయి ఇబ్బందిపడుతున్న పేదలకు సహాయ కార్యక్రమాలు చేశారు. మొదటి విడతగా పుల్లడి గుంట మిర్చి పొలాల్లో వలస కూలీలకు మండలశాఖ అధ్యక్షులు పి.హనుమంతరావు ఆర్థిక సహకారంతో 13,000/- రూపాయలు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రెండు, మూడువిడతల్లోమరో 35,000/- రూపాయలతో మండలంలోని కుర్నూతల, చింతపల్లిపాడు, పల్లపాడు గ్రామాల్లో వలస కూలీలకు, నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు.

ఈ సహాయ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ యం.హనుమంతరావు, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు (జివి), మండలఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.హనుమంతరావు, ఏవి సతీష్ కుమార్, ఎంఇఓ ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు మార్తమ్మ, జె.సూరిబాబు, ఎం.శివయ్య, సిఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వెల్దుర్తి**



వెల్దుర్తి మండలం మాచర్ల ప్రాంతీయ కేంద్రంతో కలిసి కార్యక్రమాలు నిర్వహించింది. నిధులు కూడా సంయుక్తంగా వసూలు చేసినా వెల్దుర్తి వరకు 62,000/- రూపాయలు వసూలు చేయడం జరిగింది. మండలంలోనిచెంచు, పేద కుటుంబాలకు, రచ్చమల్లపాడులోని నాపరాయి కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ సహాయ కార్యక్రమాల్లో ఎంపిడిఓ గౌసియాబేగం, ఎంఇఓ అల్లిసురేష్, సబ్‌ఇన్స్‌స్పెక్టర్ చెన్నకేశవులు, జిల్లాకార్యదర్శి బివి

నాగరాజు, రాష్ట్రకౌన్సిలర్ బివి శ్రీనివాసరావు మండల అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ నాయకులు ఫ్రాంక్లిన్, గాలిబ్ సాహెబ్, జెవికెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వేమూరు**



వేమూరు మండలశాఖ ఆధ్వర్యంలో 4 విడతలుగా సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. 16/4/2020న మండలంలోని వరహాపురంరోడ్డు, అంబేద్కర్ నగర్, ఎంఆర్సి వెనుక నివాసం ఉండే 100 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మూడువందల 300/- రూపాయలు విలువచేసేనిత్యవసరవస్తువులు, 100 మాస్కులుపంపిణీచేశారు. తర్వాత జరిగిన మూడు విడతల కార్యక్రమాల్లో చావలి ఎస్టి కాలనీ, వరహాపురం యానాదుల సంఘం, జంపని తదితర ప్రాంతాల్లో నిత్యావసర సరుకులతో పాటు మాస్కులు పంపిణీ చేశారు.

ఈ సహాయ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి జి.శాంతారావు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.పోతురాజు, పి.బాబురావు, సీనియర్ నాయకులు మరియ దాసు, సీతారామ మూర్తి, బాజీ, కె.రామకృష్ణ, సిఐటియు నాయకులు బాబు ప్రసాద్, పిడి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ**



బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల, శావల్యాపురం, వినుకొండ ఐదు మండలాలు వినుకొండ ప్రాంతీయకేంద్రంగా సంయుక్తంగా నిధివసూలు, కార్యక్రమాలనిర్వహణచేస్తున్నాయి. అయినా మండలాల వారీగా నిధులు కొన్ని వసూలు చేయడం జరిగింది.

బొల్లాపల్లి– 13,950/– రూపాయలను విరాళాలుగా సేకరించారు.
ఈపూరు– 11,800/– రూపాయలు విరాళాలు వసూలు చేశారు.
నూజెండ్ల– 11,000/– రూపాయలు విరాళాలు వసూలు చేశారు.
శావల్యాపురం – 7,000/– రూపాయలు విరాళాలు సేకరించారు.
వినుకొండ– 80,000/– రూపాయలు విరాళాలు సేకరించడం జరిగింది.

జిల్లాలోనేమొట్టమొదటగా వినుకొండ ప్రాంతీయ కేంద్రంసహాయ కార్యక్రమాలను ప్రారంభించి జిల్లా మొత్తానికి ఆదర్శంగా నిలిచింది. మొత్తం మూడు విడతల్లో ప్రాంతీయ కేంద్రం తరఫున సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం 10 రకాల వస్తువులతో ప్యాకింగ్ చేసి 31/3/2020న సుందరయ్య కాలనీలో 150 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఆ తర్వాత జరిగిన రెండు విడతల కార్యక్రమాల్లో బొల్లాపల్లి, గంగులపాలెంలో కర్నూలు జిల్లా బనగాన పల్లె కూలీలకు సహాయ కార్యక్రమాలుచేశారు.

అలాగే యుటియఫ్ వినుకొండ ప్రాంతం సీనియర్ నాయకులు జి.నాగేంద్రుడు వ్యక్తిగతంగా సంఘ బాధ్యతగా వినుకొండ పాములకాలనీలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే వివాహ వార్షికోత్సవం సందర్భంగా 12,000/– విలువైన సరుకులు, వృద్ధాశ్రమంలో అన్నదానం కోసం 5,000/–రూపాయలు విరాళం అందించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శులు యం.రవిబాబు, ఆర్.అజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఏ.నాగేశ్వరరావు, ఇ.వెంకటరెడ్డి, బి.ప్రభాకరరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.పోలయ్య, జి.నాగరాజు, వినుకొండ ప్రాంతీయ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కోటానాయక్, డి.మస్తాన్, ఎన్.దుర్గ నాగ వర ప్రసాద్, బి.భాస్కరరావు, ఐ.రామిరెడ్డి, పి.శ్రీనివాసరావు, కె.రాం బాబు, డి.రవికుమార్, పి.రమేష్‌బాబు, జి.రామారావు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాపట్ల పట్టణం**



బాపట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 30/4/2020న మొదటి విడత సహాయ కార్యక్రమాల్లో భాగంగా 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంచి పెట్టారు. రెండు, మూడువిడతల్లోమరో 190 కుటుంబాలకు సహాయం చేశారు. పట్టణంలోని 1 నుంచి 6 వార్డుల్లోఎంపిక చేసిన నిరుపేదలకు సహాయ కార్యక్రమాల్లో సరుకులు పంచారు.

ఈ సహాయ కార్యక్రమాల్లో జిల్లాకార్యదర్శి జె.వినయ్‌కుమార్, పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కోటిలింగాచారి, జి.రాజేష్, సహాధ్యక్షులు స్వరూపరాణి, సీనియర్ నాయకులు టి.సుబ్బారావు, ప్రసాద్, నాగవర్ధనరావు పాల్గొన్నారు.

**మంగళగిరిటౌన్**

మంగళగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో 6/4/2020న మొదటి విడత, 20/4/20న రెండో విడత సహాయ కార్యక్రమాలు జరిగాయి. 200 మంది వలస కార్మికులకు మున్సిపల్ కమీషనర్ సూచన మేరకు సహాయం చేయడం జరిగింది. అలాగే క్వారంటైన్ డ్యూటీ

నుండి వచ్చిన వారికి కూడా సహాయం చేశారు. సబ్బు, బ్రష్, పేస్ట్, సర్ఫ్, ఆయిల్, దుప్పటి, టవల్ ఇవ్వడం జరిగింది.

ఈ సహాయ కార్యక్రమాల్లో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.ఆంజనేయులు, పట్టణశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.కోటిరెడ్డి, కె. సైదానాయక్, పట్టణశాఖ సీనియర్ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికోసంమొత్తం 88,590/- రూపాయలు విరాళాలు వసూలు చేశారు.

**రేపల్లెటౌన్**



రేపల్లె పట్టణ శాఖ ఆధ్వర్యంలో 17/4/20న సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. పట్టణంలోని 1, 8, 10, 21, 24 వార్డులలో మున్సిపల్ సిబ్బందికి, శానిటేజర్లు, వర్కర్లకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ సహాయ కార్యక్రమాలకు 36,000/-రూపాయలను ఉపాధ్యాయుల నుండి వసూలు చేయడం జరిగింది. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ బి.విజయసారథి, జిల్లాకార్యదర్శి కె.శివశంకర్, పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్వి రమణ, ఎన్.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఎల్.లక్ష్మీనారాయణ, పీ.వీ.సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, యు.రత్నబాబు, డి.వెంకటేశ్వర రావు, మండల ప్రధానకార్యదర్శి జి.బాలకృష్ణ, సిఐటియు రేపల్లె డివిజన్ బాధ్యులు సిహెచ్.మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.

**తెనాలి పట్టణ శాఖ**



తెనాలి పట్టణ శాఖ జిల్లాలో వినూత్నంగా ప్రతిరోజు 100 మందికి భోజనం పెట్టాలని నిర్ణయం తీసుకొని 2/4/20న భోజనం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి 57 రోజులు నడిపారు. ప్రతిరోజు 6,000/- రూపాయలు ఖర్చుతో భోజనం వండించి పంపిణీ చేశారు. మున్సిపల్ అధికారులు కేటాయించిన కోగంటి శివయ్య మెమోరియల్ స్కూల్, రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురు ఆశ్రయం పొందుతున్న వారికి, రోడ్లపై ఉండే యాచకులకు, అనాధలకు ప్రతి రోజు అన్నదానం చేయడ ంగొప్పవిషయం.

**మున్సిపల్అధికారులప్రశంసలు:-** తెనాలి మున్సిపల్ అధికారుల సమావేశానికి ఒక్క యుటియఫ్ నాయకులను మాత్రమే పిలవడం, యుటియఫ్ చేస్తున్న పనిని వారు అభినందించడం, ఒక్క యుటియఫ్‌కు మాత్రమే ఈ రెండు ప్రాంతాలు కేటాయించడం మన సంఘం యొక్క ప్రతిష్టను పెంచింది.

**పలువురికి స్ఫూర్తిగా:-** మన యుటియఫ్ పట్టణశాఖ చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి స్పందించి అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. పుట్టినరోజు నిరాశ్రయుల మధ్య చేసుకొనివారికి పండ్లు, కేకులు, భోజనాలు పెట్టడం నిత్యకృత్యమైంది. కొంతమంది తమ పెద్దల వర్ధంతులను కూడా ఇక్కడచేయడం, పెళ్లిరోజు కానుకలను ఇవ్వడం స్ఫూర్తినిచ్చే అంశాలు. అనేకమంది యుటియఫ్ సీనియర్ నాయకులు ఒకటికి రెండు, మూడుసార్లు సహాయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా నడుపుతున్నారు.

**జెవివి, ఐఎంఏ భాగస్వామ్యం:-** యుటియఫ్ నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాన్నిచూసివీళ్ళద్వారాని జమైనవారికి సహాయం అందుతుందని భావించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తరఫున ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. జన విజ్ఞాన వేదిక ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహిస్తూవచ్చింది.

ఈ కార్యక్రమం ఇంత అద్భుతంగా జరగడానికి తెనాలి ప్రాంతీయ శాఖల కృషి, పట్టుదల ఉంది. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, ఎండి గయాసుద్దీన్, ప్రాంతీయ కోశాధికారి ఎస్‌కె అహ్మద్ హుసేన్, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, తెనాలి పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.బసవేశ్వరరావు, జి.ప్రసన్న కుమార్, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.సందీప్, ఎస్.శ్రీనివాసరావు, చక్రవర్తి, సీనియర్ నాయకులు, ఐ.డేవిడ్‌రాజు, పిఎల్ జిసూర్యప్రకాష్ రావు, కుర్రా శ్రీనివాసరావు పట్టణశాఖ సహాధ్యక్షులు పి.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఉన్న 66 శాఖలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి, దానికోసం ఉపాధ్యాయుల నుండి విరాళాలు వసూలు చేయడం జరిగింది. కొన్నిమండలాల్లో కార్యక్రమాలు నిర్వహించకలే పోయినా ప్రాంతీయ కేంద్రంలో నిర్వహించడం కోసం విరాళాలు ఇచ్చారు.

గుంటూరు జిల్లాలో జరిగిన ఈ కోవిడ్-19 సహాయ కార్యక్రమాలు అద్భుతం ఇది మనకాలంలో సృష్టించబడిన చరిత్ర. యుటియఫ్ గమనంలో ఇదొక మైలురాయిగామిగిలిపోయే ఘట్టం. యుటియఫ్‌ను ఉపాధ్యాయుల నుండి సమాజంలో మనల్ని పోషించే ప్రజలకు ఎంతోకొంత సేవచేసే కృషిలో భాగ్య స్వాములైన ప్రతిఒక్కరికీ పేరు పేరునా అభినందనలు తెలియచేస్తూ........

**సంక్షిప్తసమాచారం (అంకెల్లో)**

| | | | |
|---|---|---|---|
| 1. | వసూలైనమొత్తంవిరాళాలు (ఇప్పటివరకు) | - | 33,50,482 |
| 2. | దాతలసంఖ్య | - | 2,659 |
| 3. | లబ్ధిపొందినకుటుంబాలు | - | 11,093 |
| 4. | కార్యక్రమాలుజరిగినకేంద్రాలు | - | 216 |
| 5. | పాల్గొన్నఉపాధ్యాయులు | - | 560 |
| 6. | పంపిణీచేసినభోజనాలు | - | 6,500 |
| 7. | పంపిణీచేసినమాస్కులు,శానిటైజర్లు | - | 4,780 |